SE – 031

# I Semester B.Sc./B.Sc.(FAD)/(IDD)/B.C.A. Degree Examination, January 2025
## (SEP 2024-25)
## TELUGU LANGUAGE (Paper – I)
## Classical Telugu Literature and Padasahithyam

VISHWA CHETHANA DEGREE COLLEGE Anekal - 562106

Time : 3 Hours　　　　Max. Marks : 80

***Instruction : All** questions are **compulsory**.*

I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలను రాయండి. **(10×1=10)**

1) ఆంధ్రశబ్ద చింతామణి గ్రంథ రచయిత
A) నన్నయ　B) తిక్కన　C) ఎఱ్ఱన　D) శ్రీనాథుడు

2) శ్రీనాథుడు కాలము ఏది ?
A) 11 వ శతాబ్దము　B) 12 వ శతాబ్దము
C) 13 వ శతాబ్దము　D) 15 వ శతాబ్దము

3) పాండవులు తండ్రిలేని పిల్లలు అని అన్నది ఎవరు ?
A) ధృతరాష్ట్రుడు　B) దుర్యోధనుడు　C) శ్రీకృష్ణుడు　D) భీష్ముడు

4) గిరీశ, సూక్తి, మునీంద్ర ఏ సంధి ?
A) ఇకార సంధి　B) ఉకార సంధి　C) యడాగమ సంధి　D) సవర్ణదీర్ఘ సంధి

5) అన్నమయ్య తాళ్లపాక వదలి తిరుపతి చేరిన పిమ్మట ఏ మతమును స్వీకరించిరి ?
A) శైవ మతం　B) జైన మతం　C) బౌద్ధ మతం　D) వైష్ణవ మతం

6) కార్వేటినగర సంస్థానము ఎన్ని శతాబ్దముల కాలము కవితకు, కళలకు పట్టుకొమ్మయై నిలిచినది ?
A) రెండు శతాబ్దములు　B) మూడు శతాబ్దములు
C) నాల్గు శతాబ్దములు　D) ఐదు శతాబ్దములు

7) క్షేత్రయ్య జన్మస్థలం
A) తాళ్లపాక　B) గురజాడ　C) మొవ్వ　D) కార్వేటి

8) గంధవతీనగరమును పరిపాలించినవారు
A) ఇంద్రుడు　B) వాయువుడు　C) దుష్యంతుడు　D) పైవేవీ కావు

9) శత్రుభయం, బోరబాధ ఏ సమాసములు ?
A) సప్తమీ　B) ద్వంద్వ　C) షష్ఠీ　D) బహువ్రీహి

10) సంకీర్తనాచార్యులు అని ఎవరిని పిలుస్తారు ?
A) క్షేత్రయ్య　B) అన్నమయ్య　C) సారంగపాణి　D) త్యాగయ్య

P.T.O.

II. ఈ క్రింది వాటిలో **ఒక** దానికి భావమును రాయండి. **(1×10=10)**

1) ఇది మునినాథకన్య యని యెంతయు నిస్పృహవృత్తి నున్న నా
హృదయము రాజపుత్త్రి నని యిక్కమలాక్షి నిజాభిజాత్యసం
పద నెఱిఁగించినన్ మదనబాణపరంపర కప్పు డుండ నా
స్పద మయి సంచలించె నళిపాతవికంపితపంకజాకృతిన్.

2) అరుణ గభస్తిబింబ ముదయాద్రి పయిండబొ డ తేర గిన్నె లోం
బెరుగును వంటకంబు వడపిందియలుం గుడువంగఁబెట్టు ని
ర్భర కరుణాధురీణయగు ప్రాణము ప్రాణము తల్లియున్న దే
హరహర యెవ్వరింకం గడుపారసిపెట్టెద రీప్సితాన్న ముల్.

III. ఈ క్రింది వాటిలో **నాల్గింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయునది. **(4×5=20)**

1) నిక్కాశ్యపు లర్థిc జెప్పె రెను వినంగన్.

2) దురితం బొనరించి నట్ల తుదిc గీడు సుమీ.

3) నగరముకుc దూర్పుదిక్కున గుణోదారం.

4) నొరు లొఱింగిరి గదవో వో తుమ్మెదా.

5) యింటి వెచ్చానికై పదరూక లమర్చినావా.

6) వనజాక్షి బోటు లెవరైనా – యిచ్చట యున్నా.

IV. ఈ క్రింది వాటిలో **నాల్గు** లఘుప్రశ్నలకు సమాధానములు వ్రాయునది. **(4×5=20)**

1) గుణనిధిలో కథ సారాంశం వ్రాయండి.

2) శకుంతల జన్మ క్రమం తెల్పండి.

3) ధృతరాష్ట్రుడుని పరిచయం చెయ్యండి.

4) క్షేత్రయ్య సాహిత్యంలోని పదములు వివరించండి.

5) ధర్మ సత్యాలను గూర్చి శ్రీకృష్ణుడు ఏమంటారు ?

6) త్రిక సంధి సోదాహరణంగా వివరించండి.

V. ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. **(2×10=20)**

1) శకుంతలోపాఖ్యానం ఇతివృత్తాన్ని వివరించండి.

2) తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలను వివరించండి.

3) తిక్కన నాటకీయతను విశ్లేషించండి.

4) సారంగపాణిని పరిచయం గురించి వ్రాయునది.

______________